సంక్షేమ పథకాలలో పేదలకే ప్రాధాన్యత

ఎమ్మెల్యే కాలె యాదయ్య

షాబాద్ : గ్రామసభలో మాట్లాడుతున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

విఠాయిపల్లి గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

షాబాద్, జనవరి 23: సంక్షేమ పథకాలు అందించడంలో పేదవారికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల పంపిణీ పథకాలపై నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా వంటి పథకాలు అర్హులకు అందజేస్తామన్నారు. అదే విధంగా మండలంలోని రుద్రారం, చందనవెల్లి, నాగరకుంట, బొబ్బిలిగామ, లక్ష్మారావుగూడ, గొల్లూరుగూడ, కుమ్మరిగూడ, కొమరబండ, కుర్వగూడ, చర్లగూడ, సర్దార్‌నగర్ గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాలకు సంబంధించిన కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతుభరోసా తదితర పథకాలకు సంబంధించిన వివరాలను అధికారులు గ్రామసభలో చదివి ప్రజలకు వినిపించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి, ఎంపీడీవో అపర్ణ, తహసీల్దార్ కృష్ణయ్య, డిప్యూటీ తహసీల్దార్, మధు, ఎంపీవో శ్రీనివాస్, వ్యవసాయాధికారి వెంకటేశం, ఏపీవో వీరాసింగ్, ఏపీఎం నర్సింహులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అక్తర్‌పాషా, మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరంతర ప్రక్రియ సంక్షేమ పథకాలు

ఆమనగల్లు : ప్రభుత్వం ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగే ప్రక్రియ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లిలో గురువారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రైతు ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు వంటి పథకాల జాబితాల్లో పేర్లు లేవని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంక్షేమ ఫలాలు అర్హులందరికీ అందిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహ, మున్సిపల్ చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ వసంత, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ సుజాత, కేఎన్ఆర్ సేవా దళం అధ్యక్షుడు బాబా, నాయకులు వెంకట్‌రెడ్డి, పర్వతాలు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, జగన్, శంకర్, రవీందర్, శ్రీధర్, తిరుమలేశ్, లింగం, కృష్ణ, డేవిడ్, సుధాకర్, యాదిరెడ్డి పాల్గొన్నారు.

కడ్తాల్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మైసిగండిలో నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ చైర్‌పర్సన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ నరశ్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు తులసీరాంనాయక్, శేఖర్‌గౌడ్, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత, సీఐ శివప్రసాద్, ఆర్ఐలు వాహిద్, నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ అందిస్తాం

నందిగామ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండలంలోని చేగూరు, అంతిరెడ్డిగూడ గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్‌రెడ్డి, కృష్ణ, కుమారస్వామిగౌడ్, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి, ఏవో వాని, నాయకులు నర్సింహ, కృష్ణ, శ్రీశైలం, బుచ్చయ్య, భాస్కర్, రాజశేఖర్, వెంకట్ పాల్గొన్నారు.

గ్రామ సభల్లో గందరగోళం

మొయినాబాద్ : మండల పరిధిలోని అజీజ్‌నగర్‌లో తహసీల్దార్ గౌతంకుమార్, చిలుకూరు గ్రామంలో ఎంపీడీవో సంధ్య, కేతిరెడ్డిపల్లి గ్రామంలో పశువైద్యాధికారి వెంకట్‌యాదవ్, ఎతుబార్‌పల్లి గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ వినోద్‌కుమార్, కుత్బుద్దీన్‌గూడలో ఏఈ సూర్యనారాయణ, నాగిరెడ్డిగూడలో పీఆర్ ఏఈ ఆశా జ్యోతి, పెద్దమంగళారం, ఎల్కగూడలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ ఇమ్రాన్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు పెట్టుకున్న వారి పేర్ల జాబితాను చదవి వినిపించారు. దరఖాస్తు పెట్టుకుంటే తమ పేర్లు ఎందుకు రాలేదని కొందరు నిలదీశారు. పెద్దమంగళారం గ్రామంలో ఓ కాంగ్రెస్ నేత లేచి ప్రజలకు సమాధానం చెబుతున్న క్రమంలో కారు ఉంటే రేషన్ కార్డు రాకపోయేదని చెబుతుండగా ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు రేషర్ కార్డు కోసం దరఖాస్తులు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ అందిస్తామని చెప్పి ఓట్లు వేసుకున్నారు.. ఇప్పుడు ప్రజలను మోసం చేశారని అధికారులు, కాంగ్రెస్ నేతలను నిలదీశారు. రేషన్ కార్డులు.. ఇండ్లు వస్తాయనే నమ్మకం లేదని ప్రజలు గ్రామ సభల్లో ఆందోళన వ్యక్తం చేశారు.

తట్టిఅన్నారంలో గందరగోళం

పెద్దఅంబర్‌పేట : మున్సిపాలిటీపాలిటీ పరిధి తట్టిఅన్నారంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో మా పేరు రాలేదని స్థానికులు ప్రశ్నించారు. 18వ వార్డుకు సంబంధించి పలు పథకాల కోసం తట్టిఅన్నారంలోని వార్డు కార్యాలయంలో స్థానికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చదివిన జాబితాలో మా పేర్లు ఎందుకు రాలేదని పలువురు అరవడంతో గందరగోళం నెలకొన్నది. జాబితాలో పేర్లు లేనివారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు.

షాద్‌నగర్ పట్టణంలో..

షాద్‌నగర్‌టౌన్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని కౌన్సిలర్ విశాల, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం అన్నారు. పట్టణంలోని 23వ వార్డులో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది రమేశ్, ప్రియాంక, భాస్కర్, రాము, హరీశ్‌రాజ్, నాయకులు శ్రీధర్, సురేశ్ పాల్గొన్నారు.

గ్రామసభలతో కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

కడ్తాల్ : గ్రామసభలతో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ మండిపడ్డారు. గురువారం మండల పరిధిలోని గాన్గుమార్లతండాలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులకే ప్రభుత్వ పథకాలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు హంస్యమోత్యానాయక్, భీక్యానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ సేవ్యానాయక్, మాజీ ఉప సర్పంచ్ పాండునాయక్, తండావాసులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

అబ్దుల్లాపూర్‌మెట్ : మండల పరిధిలోని మజీద్‌పూర్, బాటసింగారం, ఇనాంగూడ, చిన్నరావిరాల గ్రామాల్లో గురువారం గ్రామ సభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల జారీ పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. అధికారులు ఎంపిక చేసిన లబ్దిదారుల జాబితా సక్రమంగా లేదని, అనర్హుల పేర్లు వచ్చాయని ప్రజలు అధికారులను నిదీశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవో మధుసూదనచారి, సీడీపీవో రేణుక, పంచాయతీరాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రజనీకాంత్‌రెడ్డి, రాంబాబు, రాఘవేందర్, ప్రేమలత, మాజీ ప్రజాప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, లతశ్రీగౌరీశంకర్, యశోద, వెంకటేశ్, మేడిపల్లి బాలమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఏడాది పాలనలో ఇబ్బందులే..

ఆమనగల్లు : కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని బీఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ అన్నారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఈ విషయాలను ప్రశ్నించే నాయకులపై కేసులు పెట్టడమే ఒక పనిగా పెట్టుకుందని అన్నారు. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘు, సాయిలు, యాదయ్య నాయకులు వెంకటేశ్, భాస్కర్, శివకుమార్, యాదయ్య, సైదులు, నాగిళ్ల జగన్, గణేశ్, శ్రీరాములు, మహేశ్ నేత, శివ, గణేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంచాల : మండల పరిధిలోని ఎల్లమ్మతండా, చీదేడు, దాద్‌పల్లి, మంచాల, ఆగపల్లి తదితర గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో రేషన్‌కార్డులు, రైతు ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు వాటిపై అర్హులైన వారి జాబితాను గ్రామ సభలో చదివి వినిపించారు. గ్రామ సభల్లో లబ్ధిదారుల పేర్లు రాకపోవడంతో అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ జెనిగ వెంకటేశ్, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో గందరగోళం

చేవెళ్ల రూరల్ : శంకర్‌పల్లి మండల పరిధిలోని గ్రామాల్లో మూడో రోజు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో గందరగోళం చోటుచేసుకున్నది. గురువారం చందిప్ప గ్రామ సభలో ఉదయం 11 గంటల వరకు ఏ ఒక్క అధికారి కూడా హాజరు కాకపోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. దీంతో కొంత మంది వెనుదిరిగిపోయారు. అలాగే మోకిలా గ్రామ సభలో జాబితాలోని పేర్లను చదవడంలో తడబడిన పంచాయతీ కార్యదర్శిపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సభలో గందరగోళం చోటు చేసుకున్నది. దీంతో ఎంపీడీవో వెంకయ్య జోక్యం చేసుకొని ప్రజలకు సర్ది చెప్పారు.

పెద్దఅంబర్‌పేటలో అధికారులను వివరాలు అడుగుతున్న స్థానికులు

చేవెళ్ల రూరల్ : మోకిలా గ్రామ సభలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

పాలక వర్గం సభ్యులను సన్మానించిన ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల రూరల్, జనవరి 23 : పదవీకాలం ముగిసినా నాయకులు అధికారులు, ప్రజల సమన్వయంతో మున్సిపల్ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ పాలకవర్గం చివరి సమావేశానికి ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ కొత్త భవనంతో పాటు బీసీ భవన్‌కు స్థలం కేటాయిస్తే ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మహేందర్ రెడ్డి, యాదయ్య కలిసి చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కుమార్ మొలుగరం నుంచి అవార్డు అందుకుంటున్న మహేశ్

కడ్తాల్, జనవరి 23: స్వామి వివేకానంద జాతీయ యూత్ అవార్డు–2025కు మండల కేంద్రానికి చెందిన మహేశ్ ఎంపికయ్యాడు. ఈ మేరకు గురువారం నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన, స్వామి వివేకానంద జయంతి ముగింపు ఉత్సవాల్లో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కుమార్ మొలుగరం నుంచి అవార్డు అందుకున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు కార్యదర్శి మహేశ్ తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న తనకు అవార్డు రావడం సంతోషంగా ఉన్నదన్నారు.

దర్గాలో ప్రార్థనలు

షాద్‌నగర్‌రూరల్, జనవరి23: ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల పరిధిలోని నేరళ్లచెరువు గ్రామంలోని హజ్రత్ షా మూసా ఖాద్రీ దర్గా ఉత్సవాల్లో గురువారం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కులమతాలకతీతంగా ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ఆయన వెంట నాయకులు మాజీ వైస్ ఎంపీపీ మౌనికహరికృష్ణ, పర్వేస్‌హుస్సేన్, అడ్డుఎజాజ్, అద్నాన్, ఎల్లయ్య, నర్సింహులు, సాబీర్, సాజిద్, నజీర్‌హుస్సేన్, ఉమర్‌సయ్యద్‌మన్సూర్, జిలాని, ఉస్మాన్ పాల్గొన్నారు.

బీసీలు హక్కుల సాధనకు ఉద్యమించాలి

షాబాద్, జనవరి 23: బీసీలంతా తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణయాదవ్ అన్నారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ గ్రామంలో బీసీసేన సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పత్తి శేఖర్, ఉపాధ్యక్షుడిగా నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, కార్యదర్శిగా సాయిరాంగౌడ్, కోశాధికారిగా చంద్రశేఖర్, సలహాదారులుగా శ్రీనివాస్, మహేశ్, శ్రీశైలం, కార్యవర్గసభ్యులుగా శివ, రమేశ్, వెంకటేశ్, శ్రీశైలం, యాదయ్య, లింగం, మల్లేశ్, మహేందర్, శ్రీకాంత్, శశికుమార్‌లను ఎన్నుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీసీసేన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డుకు మరమ్మతులు

రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్, జనవరి23: వర్షాకాలంలో కురిసిన వర్షానికి మట్టి రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో రోడ్డుపై వాహనదారులు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రోడ్డుకు మట్టి పోసి మరమ్మతులు చేయించారు. మొయినాబాద్ మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామ సమీపంలో ఉన్న మూసీ నదిపై నూతనంగా నిర్మిస్తున్న వంతెన పక్క నుంచి వాహనదారులు చిన్నమంగళారంగోపులారం గ్రామాలకు రాకపోకలు సాగించడానికి వాగుపై చిన్నమంగళారం గ్రామానికి చెందిన అవుశేపేట అంజనేయులుగౌడ్ గ్రామ పెద్దలతో కలిసి రోడ్డుకు మట్టి పోసి మరమ్మతులు చేశారు.

భూబాధితులకు న్యాయం జరుగాలి

చేవెళ్ల రూరల్, జనవరి 23 : అన్యాయంగా గుంజుకున్న తమ భూములు మాకే ఇప్పించాలని కొండకల్, వెలిమెల శివారులోని లంబాడ గిరిజనులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాటికి వారు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 13వ రోజుకు చేరుకున్నది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అక్రమంగా తమ 80 ఎకరాల బిలాదాఖాల భూములను పలు రియల్ ఎస్టేట్ కంపెనీల వారు తీసుకున్నారని, భూములు మాకు తిరిగి ఇచ్చేంతవరకు దీక్ష, పోరాటం ఆపమన్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు. దీక్షలో ప్రతాప్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, గోపాల్, నిర్మల, వసుంధర, జంగయ్య, లక్ష్మణ్, టోప్యా, సేవ్యానాయక్, బంధం సురేందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు మర్రివాగు రాజు, కైలాస్, అశోక్, దశరథ్, మల్లేశ్, నర్సింహులు, రాఘవేందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

గొల్లగూడ గేట్ రోడ్డులో డివైడర్లు ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీసులు

చేవెళ్ల రూరల్, జనవరి 23 : రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ పోలీసుల చేపడుతున్న చర్యలు భేష్‌గా ఉన్నాయని గొల్లపల్లి గ్రామస్తులు అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధి గొల్లగూడ గ్రామం గేట్ సమీపంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డుపై ప్లాస్టిక్ రోడ్ డివైడర్స్‌ను ఏర్పాటు చేయాలని గతంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశంకు వినతి పత్రం అందజేశారు. దీంతో గురువారం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గొల్లగూడ గేట్ ప్రధాన రోడ్డులో ప్లాస్టిక్ రోడ్ డివైడర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కృష్ణ, మల్లేశ్, హన్మంత్, బాలకృష్ణ, నర్సింహులు, మహిపాల్, రాజు, శ్రీను హర్షం వ్యక్తం చేశారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

అస్మత్‌పూర్‌లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మంచాల, జనవరి 23: మండల పరిధిలోని అస్మత్‌పూర్ గ్రామంలో మంచాల పోలీసుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మధు మాట్లాడుతూ సైబర్ నేరాలపై యువత, విద్యార్థులు పూర్తి అవగాహన పెంచుకోవాలని అన్నారు. ఏ ఘటన జరిగినా వెంటనే 100కు సమాచారం అందివ్వాలని వారికి సూచించారు. గంజాయి సరఫరా చేసేవారితో పాటు సేవించే వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, యువత మత్తుకు బానిసకావద్దని చెప్పారు. మహిళల భద్రత కోసం పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్సై లాలయ్య, ఏఎస్సై సతీశ్, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీమెటీరియల్ అందజేత

విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు

చేవెళ్ల రూరల్, జనవరి 23 : శంకర్‌పల్లి మండల పరిధి మహాలింగాపురం జడ్పీహెచ్‌ఎస్‌లోని పదో తరగతి విద్యార్థులకు బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు, న్యాయవాది కోమటిరెడ్డి లక్ష్మీనర్సింహారెడ్డి ఆర్థిక సౌజన్యంతో గురువారం విద్యార్థులకు స్టడీమెటీరియల్, పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ.. పదో తరగతిలో 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్యను తన సొంత ఖర్చులతో చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరహరి, లెక్చరర్ ఫోరం అధ్యక్షుడు వక్త, తిరుపతి రెడ్డి, ఉపాధ్యాయులు అంజయ్య, మాజీ ఎంపీటీసీ భవాని, మల్లేశం, సంజయ్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, రంజిత్ రెడ్డి, శ్రావణ్ కుమార్ రెడ్డి, నరేశ్, యూత్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

మొయినాబాద్, జనవరి 23 : ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఉన్న సాయి నగర్ కాలనీకి చెందిన కండాడి మోహన్‌రెడ్డి తన కుమారుడిని మొయినాబాద్ మండల పరిధిలోని జేబీఐఈటీ కళాశాలలో పరీక్ష రాయించడానికి తన తమ్ముడు యాదిరెడ్డితో కలిసి పరీక్ష కేంద్రానికి వచ్చారు. మోహన్‌రెడ్డి తన కుమారుడు పరీక్ష రాయడానికి పరీక్ష కేంద్రంలోనికి పంపించే లోపు యాదిరెడ్డి కనిపించకుండా ఎక్కడికో వెళ్లాడు. కొద్దిసేపటి తర్వాత యాదిరెడ్డి ఫోన్ నుంచి మోహన్‌రెడ్డికి కాల్ వచ్చింది. ఫిట్స్ వచ్చి పడిపోయాడని చెప్పడంతో కాల్ చేసిన వ్యక్తులు చెప్పిన చోటకు మోహన్‌రెడ్డి వెళ్లాడు. మోహన్‌రెడ్డి అక్కడికి వెళ్లే లోపు యాదిరెడ్డి కనిపించకపోవడంతో కాల్ చేసిన వ్యక్తిని అడుగగా ఫిట్స్ వచ్చి పడిపోతే నీళ్లు తాగించి కూర్చోబెట్టి పక్కకు వెళ్లామని చెప్పారు. దీంతో కంగుతిన్న మోహన్‌రెడ్డి చుట్టు పక్కల ప్రదేశాల్లో వెతికాడు. తమ్ముడు కనిపించకపోవడంతో ఫిర్యాదు చేశాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

ఆమనగల్లు, జనవరి 23 : ఎమ్మార్పీఎస్ ఆమనగల్లు మండల కమిటీని ఎన్నుకున్నారు. గురువారం ఆమనగల్లులో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశం జిల్లా నాయకుడు మల్లేపోగు మల్లేశ్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ గట్టగల ప్రశాంత్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మండల అధ్యక్షుడిగా శ్రీశైలం మాదిగ, అధికార ప్రతినిధి వెంకటాపూర్ శివ మాదిగ, ఉపాధ్యక్షులుగా రమేష్ మాదిగ, వగ్గు జంగయ్య, ప్రధాన కార్యదర్శి కంబాలపల్లి ప్రవీణ్, కోశాధికారి కొప్పు విజయ్, ప్రచార కార్యదర్శి జంతుక విజయ్‌కుమార్ కార్యదర్శి కంబాలపల్లి పరమేష్, కార్యవర్గ సభ్యులుగా కీసయ్య, పుల్లయ్యను ఎన్నుకున్నారు. నూతన కమిటీకి నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నరసింహ మాదిగ, సీనియర్ నాయకులు కిరణ్ మాదిగ, మైసయ్య మాదిగ, కృష్ణ మాదిగ, కిరణ్‌పూలే మాదిగ, యాదయ్య, జంతుక శంకర్, కర్రె సుదర్శన్, ఎల్లయ్య, రమేష్, చెన్నయ్య, వస్పుల శ్రీరాం పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత నేతాజీ సుభాష్ చంద్రబోస్

షాద్‌నగర్‌లో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్

షాద్‌నగర్‌టౌన్, జనవరి 23: నేటి తరం యువతకు స్ఫూర్తి ప్రదాత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం పట్టణంలోని ఫరూఖ్‌నగర్‌లోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నర్సింహ, శేఖర్ పాల్గొన్నారు.

మొయినాబాద్ : నేతాజీ సుభాస్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం మండల పరిధిలోని పెద్దమంగళారం గ్రామంలో మాజీ సైనికుల ఆధ్వర్యంలో సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ నరోత్తంరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, బీజేవైఎం ట్రైనింగ్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుదీంద్రశర్మ, బీజేపీ నాయకుడు మోహన్‌రెడ్డి, కృష్ణగౌడ్, మండల ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, గ్రామ బీజేపీ కమిటీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, బూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, నాయకులు మల్లికార్జున్, రాఘవరెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, శ్రావణ్, మాణిక్యంరెడ్డి పాల్గొన్నారు.

మొయినాబాద్‌లోని పెద్దమంగళారం గ్రామంలో నేతాజీకి నివాళులర్పిస్తున్న నాయకులు

కడ్తాల్ : మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో వివేకానంద, యువజన సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు రాఘవేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షుడు మాధవులు, నాయకులు కుమార్‌గౌడ్, వెంకటేశ్, చందు, కుమార్, తిరుమలేశ్, మల్లేశ్, శ్రీను, మహేశ్, విజయ్‌నాయక్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంరూరల్ : సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని గురువారం వాసవీ రెసిడెన్షియల్ ఒకేషనల్ కళాశాల ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



కడ్తాల్‌లో..

బాధిత రైతులను ఆదుకోవాలి

యాచారం, జనవరి23: గ్రీన్ ఫీల్డ్ రోడ్డులో భాగంగా భూములు కోల్పోతున్న బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు పి.అంజయ్య డిమాండ్ చేశారు. మండలంలోని కుర్మిద్దతండాల్లో సీపీఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన పర్యటించారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డులో భాగంగా బాధిత రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ..గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులుగా భూములివ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం 2013చట్టం ప్రకారం మార్కెట్ ధర కంటే మూడు రెట్లు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన శుక్రవారం కందుకూరులో భూ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో రైతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, రైతులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

యాచారం, జనవరి23: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన యాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. దీనికి సంబంధించి సీఐ నరసింహారావు తెలిపిన కథనం ప్రకారం వివరాలు.. మండలంలోని చింతపట్ల గ్రామానికి చెందిన లక్కమల్ల జంగయ్య (50) తక్కళ్లపల్లిగేటు సమీపంలో ఉన్న పవర్ ప్లాంటు వద్ద సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. విధులు ముగించుకొని తన బైక్‌పై ఇంటికి వస్తుండగా చింతపట్ల గేటు వద్ద సాగర్ రోడ్డుపై తన గ్రామానికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న మరో బైక్ ఢీకొట్టింది ప్రమాదంలో జంగయ్య తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.